# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 19-12-2025** **సమయం : 6.45 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ రోజు పలువురు కేంద్రమంత్రులతో సమావేశమవుతారు**

2. **కేంద్రప్రభుత్వం రూపొందించిన 'వికసిత్ భారత్ – గ్యారంటీఫర్ రోజ్ గార్ అండ్ ఆజీవిక మిషన్ గ్రామీణ' వి.బి. జి రామ్ జి బిల్లు- 2025ను పార్లమెంట్ ఆమోదించింది.**

3. **తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికంగా స్థానాల దక్కించుకుందని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి వెల్లడించారు.**

4. **స్వరా?ంధ్ర 2047కు అనుగుణంగా రెండు రోజుల కలెక్టర్ల సదస్సు జరిగిందని ఆంధ్రప్రదేశ్ సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు.**

5. **ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించాలనే ప్రభుత్వ లక్ష్యానికి పీపీపీ విధానం ఉపయోగపడుతుందని ఆంధ్రప్రదేశ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.**

==========================

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ రోజు ఢిల్లీలో పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం సహకారంపై చర్చించేందుకు ముఖ్యమంత్రి ఆరుగురు కేంద్రమంత్రులతో సమావేశమవుతారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, కేంద్రజల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్, పెట్రోలియం-సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి, కేంద్ర జలరవాణా శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ తో సమావేశం అవుతారు. కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో రాష్ట్రంలో చేపట్టిన పలు ప్రాజెక్టులు, అమలు చేస్తున్న కార్యక్రమాలపై చర్చిస్తారని అధికారులు తెలిపారు.

--------------------------

దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కోసం కేంద్రప్రభుత్వం రూపొందించిన 'వికసిత్ భారత్ – గ్యారంటీఫర్ రోజ్ గార్ అండ్ ఆజీవిక మిషన్ గ్రామీణ్' వి.బి. జి రామ్ జి బిల్లు – 2025ను పార్లమెంట్ ఆమోదించింది. లోక్‌సభ ఆమోదించిన అనంతరం కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ బిల్లను రాజ్యసభలో ప్రవేశపెట్టారు. ఈ సందరరేగా జరిగిన చర్చలో కేంద్రమంత్రి మాట్లాడుతూ, భారత ప్రభుత్వం 'దేశమే ప్రథమం' అనే నినాదంతో పనిచేస్తోందని అన్నారు. గ్రామాల అభివ ృద్ధి జరిగినప్పుడే దేశం

అభివృద్ధి చెందుతుందని శివరాజ్ సింగ్ చౌహాన్ పేర్కొంటూ,

వాయిస్ 29 సెకన్లు

---

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికంగా స్థానాలు దక్కించుకుందని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో నిన్న మాట్లాడుతూ, రాష్ట్రంలోని 12వేలకు పైగా గ్రామపంచాయతీల్లో ఎన్నికలు ప్రశాంతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా జరిగాయన్నారు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై శాసన సభ సమావేశాల్లో చర్చించి.. నిర్ణయం తీసుకుంటామని పేర్కొంటూ,

వాయిస్ 29 సెకన్లు

---

స్వర్ణాంధ్ర 2047 సాధనకు అనుగుణంగా రెండు రోజుల కలెక్టర్ల సదస్సు జరిగిందని ఆంధ్రప్రదేశ్ సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో రెండు రోజుల పాటు నిర్వహించిన 5వ కలెక్టర్ల సదస్సు విశేషాలను మంత్రి నిన్న పాత్రికేయులకు వివరించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో 18 నెలల వ్యవధిలో 13.5 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడుల ఒప్పందాలు జరిగాయని చెప్పారు. వాటిలో ఇప్పటి వరకు 8.5 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడుల కార్యకలాపాలు ప్రారంభమైయ్యాయని తెలుపుతూ,

వాయిస్ 31 సెకన్లు

---

విజయవాడ రైల్వేస్టేషన్‌పై రద్దీని తగ్గించేందుకు గొల్లపూడి సమీపంలో శాటిలైట్ లేదా హాల్ట్ రైల్వేస్టేషన్‌ను ఏర్పాటు చేయాలని పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్, దగ్గుబాటి పురందేశ్వరి రైల్వేమంత్రి అశ్వినీవైష్ణవ్‌ను కోరారు. పార్లమెంటు భవనంలో రైల్వే మంత్రిని కలిసి ఈమేరకు నిన్న వినతిపత్రం సమర్పించారు. అలాగే కొండపల్లి రైల్వేస్టేషన్ నుంచి కృషా? మిల్క్ యూనియన్ వరకు రైల్వేట్రాక్‌పై నీరు చేరకుండా నీటి నిర్వహణ వ్యవస్థను ఏర్పాటుచేయాలని విజ్ఞప్తి చేశారు. రాజధాని అభివృద్ధి దృష్ట్యా కొత్తగా అమరావతి రైల్వేలైన్ నిర్మిస్తున్న నేపథ్యంలో విజయవాడ నగరంఅన్ని సౌకర్యాలకు కూడలికానుందని చెప్పారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని గొల్లపూడి ప్రాంతంలో శాటిలైట్ స్టేషన్ నిర్మించాలని, దీనివల్ల విజయవాడ రైల్వేస్టేషన్‌లో రద్దీ తగ్గుతుందని కేంద్రమంత్రికి ఎంపీలు వివరించారు.

---

భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ గ్యానేష్ కుమార్ ఈరోజు నుంచి ఆదివారం వరకు తెలుగు రాష్ట్రాల్లో పర్యటిస్తారు. పర్యటనలో భాగంగా ఈ రోజు హైదరాబాద్‌కు చేరుకుంటారు. సాయంత్రం ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీశైలానికి ఆలయానికి బయలుదేరి వెళతారు. రేపు ఉదయం శ్రీ మల్లికార్జున స్వామి స్వామివారిని దర్శించుకోనున్నారు. అనంతరం ఎల్లుండి హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ఆడిటోరియంలో తెలంగాణకు చెందిన బూత్ స్థాయి అధికారులు-దీూలతో సమావేశమై.. ఎన్నికల ప్రక్రియపై మార్గదర్శకాలు, దిశానిర్దేశం

చేయనున్నారని అధికారులు తెలిపారు.

---------------------------

పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించాలనే ప్రభుత్వ లక్ష్యానికి  ప్రభుత్వ ప్రయివేట్ భాగస్వామ్యం – పీపీపీ విధానం ఉపయోగ పడుతుందని ఆంధ్రప్రదేశ్ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్  తెలిపారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో  మంత్రి నిన్న పాత్రికేయులతో మాట్లాడుతూ, పీపీపీ విధానంలో చేపట్టిన వైద్య కళాశాలలు పూర్తయితే 75 శాతం పడకలతో ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందుతుందని చెప్పారు. పేద విద్యార్థులకు వైద్యకళాశాలల  సీట్లు అందుబాటులోకి వస్తాయని మంత్రి పేర్కొంటూ,

వాయిస్ 31 సెకన్లు

---------------------------

తెలంగాణ  ప్రభుత్వ విధానాల వల్ల  రాష్ట్ర విద్యుత్ వ్యవస్థ ఇబ్బందులకు గురవుతోందని కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి ఆరోపించారు. ఢిల్లీలోని ఆయన నివాసంలో కేంద్రమంత్రి పాత్రికేయులతో నిన్న మాట్లాడుతూ, తెలంగాణలోని విద్యుత్  ఉత్పత్తి, సరఫరా, పంపిణీ సంస్థలు నష్టాల్లో ఉన్నాయన్నారు. 2047 నాటికి రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ లక్ష మెగావాట్లకు పెరుగుతుందని అందుకు అవసరమైన వ్యవస్థ  లేదని చెప్పారు. ఉచిత పథకాల అమలుకోసం కొత్త డిస్కం ఏర్పాటుచేసి, మిగిలిన డిస్కంల ద్వారా పారిశ్రామిక, వాణిజ్య, గృహ అవసరాలను తీరుస్తూ వాటి ద్వారా ప్రభుత్వం రుణాలు తీసుకోవాలనుకుంటోందని కేంద్రమంత్రి పేర్కొన్నారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల్లో చలితీవ్రత కొనసాగుతోంది. ఆంధ్రప్రదేశ్ లోని పలు ప్రాంతాల్లో కనిష‘ ఉష్ణోగ్రతలు రానున్న మూడురోజుల్లో 4 నుంచి 2 డిగ్రీలు తగ్గే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోని దుంబ్రిగుడలో అత్యల్పంగా 3.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. అలాగే తెలంగాణాలోని కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్ లో  5. 7డిగ్రీల సెల్సియస్ కనిష‘ ఉష్ణోగ్రత నమోదైంది. ఏజెన్సీ ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కురుస్తుండడంతో ప్రయాణీకులు ఇబ్బందులు  ఎదుర్కొంటున్నారు.

=====================